‘మార్గం’ సుగమం అయ్యేదెప్పుడో!

- అధ్వానంగా మాసాయిపేట-తాళ్లగూడెం రోడ్డు
- మట్టి రోడ్డుపై ప్రయాణికులకు తిప్పలు
- బీటీ రోడ్డు నిర్మించాలని వేడుకోలు


మాసాయిపేట-తాళ్లగూడెం మధ్య మట్టి రోడ్డు

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి మారడం లేదు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇస్తున్నా ఆచరణలో అమలు కావడం లేదు. యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట-తాళ్లగూడెం గ్రామాల మధ్య బీటీ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాంలో ఈ రోడ్డు మీద వెళ్లాలంటే నరకప్రాయంగా ఉందని, గుంతల్లో నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ రెండు గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

తగ్గనున్న దూరభారం
మాసాయిపేట గ్రామం నుంచి తాళ్లగూడెం వరకు 3కిలో మీటర్ల దూరం మట్టి రోడ్డు ఉంటుంది. ఈ మట్టి రోడ్డును బీటీగా మారిస్తే మాసాయిపేట నుంచి ఆలేరు,హైదరాబాద్-వరంగల్ ప్రధాన జాతీయ రహదారికి వెళ్లడానికి దూరభారం తగ్గుతుంది. ఈ రెండు గ్రామాల మధ్య బీటీ లేకపోవడంతో గ్రామస్తులు ఆలేరుకు వెళ్లడానికి అదనంగా 12 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఈ మార్గంలో హైవే పక్కన ఉన్న పెద్దకందుకూరు గ్రామంలో ఉన్న పీఈఎల్ పరిశ్రమకు ఉద్యోగులు, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు రాకపోకలు సాగిస్తారు. ఈ రోడ్డు నిర్మిస్తే అన్ని విధాలుగా లబ్ధి చేకూరుతుందని గ్రామస్తులు చెబుతున్నారు.

వర్షాకాలంలో ప్రయాణించలేం



మాసాయిపేట-తాళ్లగూడెం మట్టి రోడ్డులో ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ముఖ్యంగా వర్షాకాలంలో ఇట్టి రోడ్డు పూర్తిగా బురద, గుంతలమయంగా మారిపోతుంది. నిత్యం తాటి చెట్టు ఎక్కడానికి ఈ మార్గంలోనే వెళుతాం. అధికారులు స్పందించి రోడ్డును బీటీగా మార్చాలి.
– కళ్లెం బాబురావు గౌడ్, కల్లుగీత కార్మికుడు, మసాయిపేట

బీటీ నిర్మించాలి



మాసాయిపేట-తాళ్లగూడెం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మిస్తే రాకపోకలు సాగించడానికి మార్గం సుగమం అవుతుంది. రోడ్డు సరిగా లేక రాత్రి సమయాల్లో గుంతలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మా గ్రామం నుంచి ఆలేరుకు వెళ్లడానికి ఈ రోడ్డు చాలా ఉపయోగపడుతుంది. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి.
– బండకింది కృష్ణ, మాసాయిపేట

గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతుల వెల్లువ


భువనగిరి : అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఆస్పత్రిలో సర్వే నిర్వహించి అనంతరం వచ్చిన సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వేధిస్తుందని తెలిపారు. ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందకపోవడంతో నగదరానికి పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఆస్పత్రికి అధునాతనంగా అభివృద్ధి చేసి సేవలు మెరుగుపర్చాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ఎండి సలీం, ఎస్‌కే రియాజ్ ఎండి సాజిద్, నెహాల్, గడ్డం అజయ్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి
ప్రభుత్వ తహసీల్దార్,ఆర్డీఓ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్స్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్స్‌తో కలిసి నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, లక్ష్మి, పారిజాత, భాగ్యమ్మ, నర్సమ్మ, మల్లేష్, చంద్రకళ, వసంత, రాములమ్మ, మైసమ్మ పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధి అధికారిపై..
తమతో దురుసుగా ప్రవర్తించిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ డ్యాన్స్ టీచర్ మమత సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. సీఎం కప్ వేడుక సందర్భంగా తమకు అవకాశం కల్పించకుండా దురుసుగా ప్రవర్తించాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. సీఎం కప్ ప్రారంభోత్సవం, ముగింపు సమయంలో మమత డ్యాన్స్ బృందానికి అవకాశం కల్పించామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ్ తెలిపారు. సమయ భావం కారణంగా మరో అవకాశం కల్పించలేకపోయామని ఆయన వివరణ ఇచ్చారు.

డాక్టర్ పోస్టు భర్తీ చేయాలని...
వలిగొండ : మండలంలోని ఆరూరులో గల పల్లె దవాఖానలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టును భర్తీ చేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ డేలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు బందారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి పాల్గొన్నారు.

ఖననానికి స్థలం కేటాయించాలని..
భువనగిరి : వీరశైవ కులస్తులు మృతిచెందితే వారిని ఖననం చేసేందుకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని కోరుతూ లింగాయత్, లింగబలిజ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు జిలుగు అడివప్ప, వీరకుమార్, రాజప్ప,పార్వతమ్మ, ఇందిర, శివ, శేఖర్, పరమేష్, సురేష్, జంగప్ప, లింగప్ప ఉన్నారు.

క్లుప్తంగా

పోటీ పరీక్షలపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిత

రామన్నపేట : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనీలిమ, స్వచ్ఛంద సంస్థ సేవకురాలు డి.మహిత తెలిపారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పోటీపరీక్షల మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జేసీ బాబు, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.బ్రహ్మం టి.కృష్ణకొండిన్య నాగరాజు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

చౌటుప్పల్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని చిన్నకొండూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం యాదగిరిరెడ్డి అన్నారు. అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శైలజ క్రీడల్లో రాణిస్తున్న 30మంది విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు, రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థి పోలోజు సంతోష్ రూ.5 వేల విలువైన వంట సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రాములు, జె.కుమారస్వామి, జి.జగన్, సత్తయ్య, జానకమ్మ, శ్రీనివాసరాజు, నర్సింహ, నీలమ్మన వీస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి జాతీయ అవార్డు


అవార్డు అందుకుంటున్న శిరోమణి

రాజాపేట : నాలుగు దశాబ్దాలుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పుల్ల శిరోమణికి జాతీయ అవార్డు దక్కింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్షిప్ జాతీయ అవార్డు-2024ను ఆదివారం రాత్రి హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా శిరోమణి అందుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, రామకృష్ణ గౌడ్, దైవజ్ఞ శర్మ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం


చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే

అడ్డగూడూరు: పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి చంద్రయ్య, లింగాల నర్సిరెడ్డి, పోలేబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. అతడితో పాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితులు సోమవారం రూ.31,500 నగదును యాదగిరి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో ముప్పిడి శ్రీనివాస్,గజ్జల శ్రీనివాస్, యాట వెంకటేశం, కృష్ణ, భాస్కరచారి, జక్కిడి శేఖర్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌రెడ్డి, సుర్కంటి జంగారెడ్డి, ఎరుకల ఆశోక్, రాందాస్, నర్సింహాచారి, రాజ్యలక్ష్మి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రం ఆవాసం మల్లెపల్లికి చెందిన గొల్ల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాంగ్రెస్ నాయకుడు అయిటిపాముల రవీంద్ర సమకూర్చిన రూ.6వేలను సోమవారం ఆ పార్టీ నాయకులు మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, శ్రీను, పల్లెర్ల రామచంద్రయ్య, పల్లెర్ల పెంటయ్య, గొల్ల ఉప్పలయ్య, గొల్ల గణేష్, శంకరయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో పేరెంట్స్ డే

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే పాఠశాలలో సోమవారం పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయ భార్గవి, కరస్పాండెంట్ సిస్టర్ అనీస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం


రామన్నపేట: ఉత్తమ రైతులను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గం

రామన్నపేట : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వలిగొండ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా భీమానాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. సోమవారం రామన్నపేట కేంద్ర కార్యాలయం ఆవరణలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్నపేట, వలిగొండ మండలాలకు చెందిన ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గుండు దానయ్య, జక్కా దామోదర్‌రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మ, ఉక్కుర్తి చంద్రయ్య, సత్తయ్య, నరహరి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
భువనగిరి : రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు హీరేకార్ శ్రీను ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు సిల్వర్ నర్సింగ్‌రావు, సిద్దేశ్, గోపి ఎల్లయ్య, శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

స్వర్ణగిరి క్షేత్రం సందర్శన

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సోమవారం భారత పార్లమెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాజేందర్ సింగ్ సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆయనకు అర్చకులు స్వామి వారి ప్రసాదాలను అందజేసి శాలువతో సన్మానించారు.

చేనేత కార్మికుల అభ్యున్నతికి పాటుపడుతా


ప్రమాణ స్వీకారం చేస్తున్న పద్మశాలి మహాజన సంఘం పాలకవర్గం సభ్యులు

భూదాన్‌పోచంపల్లి: చేనేత కార్మికుల అభ్యున్నతికి పాటుపడుతానని రేవనపల్లి పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు నోముల రఘు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో సోమవారం రేవనపల్లి పద్మశాలి మహాజన సంఘం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల రఘు, ఉపాధ్యక్షులుగా గుర్రం లక్ష్మీనారాయణ, గుండు రాజు, ప్రధానకార్యదర్శిగా కొంగరి వెంకటేశం, సహాయకార్యదర్శిగా చిలువేరు శంకర్‌దాస్, కోశాధికారిగా వనం వెంకటేశంతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అనంతరం పోచంపల్లి పద్మశాలిమహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు నూతనపాలకవర్గంచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, కౌన్సిలర్ గుండు మధు, టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, సీత సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కైరంకొండ సత్యనారాయణ, నాయకులు కొంగరి జంగయ్య, సూరెపల్లి యాదగిరి, గుర్రం చంద్రయ్య, వనం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలపై పెల్లుబికిన నిరసనలు

- పలుచోట్ల అమిత్‌షా దిష్టిబొమ్మలు, ఫ్లెక్సీల దహనం
- బహిరంగ క్షమాపణ చెప్పాలని నాయకుల డిమాండ్


చౌటుప్పల్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫ్లెక్సీని దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, మాయ కృష్ణ, మండల కొండ అశోక్, ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య, వెంకటేశం, యాదయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ఫ్లెక్సీ..
చౌటుప్పల్ : డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎంఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. బస్‌స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, ఎండి.పాషా, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, దాసు, మల్లేష్, స్వామి, దశరథ, ఈదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, పాండు, చిరంజీవి, రమేష్, శ్రీనివాస్, నరేష్, స్వామి పాల్గొన్నారు.

మోత్కూరు : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలో సోమవారం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, వెండి యాదగిరి, రామస్వామి తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొత్తగూడెంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాచకొండ కృష్ణయ్య, కొమ్ము మల్లేశం, ఉడుత గాలయ్య, లక్ష్మారెడ్డి, సత్తయ్య, అంజయ్య, ఉన్నారు.

మంత్రివర్గం నుంచి తొలగించాలి
వలిగొండ : అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పైళ్ల గణపతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మొగిలిపాక గోపాల్,మెరుగు వెంకటేశం,వాకిటి వెంకటరెడ్డి,దొడ్డి భిక్షపతి,కొండే కిష్టయ్య,వేముల నాగరాజు, ద్యానబోయిన యాదగిరి,నరసింహ పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్ స్తంభాల తొలగింపు

- కొత్తవి నాటి తీగలను సరిచేసిన విద్యుత్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..


స్తంభాలను సరి చేస్తున్న విద్యుత్ సిబ్బంది

మోత్కూరు : పట్టణంలోని పెద్దచెరువు మినీ ట్యాంక్ బండ్ రోడ్డుపై ప్రమాదకర విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌కో సిబ్బంది తొలగించారు. అస్తవ్యస్తంగా విద్యుత్‌లైన్, ఒరిగిన స్తంభాలతో పొంచి ఉన్న ప్రమా దం శీర్షికన గత నెల 28న ‘సాక్షి’లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మినీ ట్యాంక్‌బండ్‌పై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేశారు. మూడు స్తంభా లను పూర్తిగా తొలగించారు. వాటి స్థానంలో మరో నాలుగు కొంత స్తంభా లను నాటి అస్తవ్యస్తంగా ఉన్న లైన్‌ను సరిచేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : నల్లగొండలో ఈ నెల 28 నుంచి జరిగే యూటీఎఫ్ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినేనిపల్లి వెంకటాచారి కోరారు. సోమవారం మోత్కూరులో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సభలకు ముఖ్య అతిథులుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దర్శనం వెంకన్న, అరూరు ఎల్లయ్య, పులకరం వెంకటేష్, అన్నారం సత్తయ్య, దడిపల్లి శ్రీనివాస్, ఉప్పలయ్య, బుగ్గయ్య పాల్గొన్నారు.

సీపీఐ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

మోత్కూరు : సీపీఐ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కేఆర్ భవన్‌లో సోమవారం జరిగిన పార్టీ మండల కౌన్సిల్‌లో పాల్గొని మాట్లాడారు. వార్షికోత్సవాల సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి జెండాలు ఎగుర వేసి సభలు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో నాయకులు అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, జిట్ట రాములు, ఎం.శేఖర్‌రెడ్డి, మల్లేష్, పోచం కన్నయ్య పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం


సభ్యత్వం అందజేస్తున్న సోములు

మోత్కూరు : ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. సోమవారం మోత్కూరు మండల కేంద్రంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ల నర్సింహ్మ, నాయకులు వంగాల మారయ్య, మోత్కూరు పట్టణ అధ్యక్షుడు ఎస్.కె.శ్రీను, సి.హెచ్.ఆనంద్, రుద్రవెల్లి నర్సింహ్మ, నాగరాజు, అనిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

‘తపాస్‌పల్లి’ నీటితో సస్యశ్యామలం


నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): తపాస్‌పల్లి ప్రాజెక్టు నీటితో ఆత్మకూరు(ఎం) మండలం సస్యశ్యామం కానుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ తెలిపారు.తపాస్‌పల్లి ప్రాజెక్టు ద్వారా మండల కేంద్రంలోని వీరుల చెరువుకు వస్తున్న నీటి ప్రవాహాన్ని సోమవారం వారు పరిశీలించి మాట్లాడారు. తపాస్‌పల్లి ప్రాజెక్టు నీటితో బిక్కేరు వాగుకు ఇరువైపులా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, పోతగాని మల్లేశం గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, పాశం అనంతరెడ్డి, ఎలిమినేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట సర్వతోముఖాభివృద్ధికి కృషి


రామన్నపేట చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


రామన్నపేట: చిట్యాల-భువనగిరిరోడ్డుపై వెలుగుతున్న బటర్‌ఫ్లై లైట్లు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ప్రణాళికాబద్ధంగా రామన్నపేట సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చిట్యాల-భువనగిరి ఆర్ అండ్ బీ రోడ్డువెంట ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై లైట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జాయిన్ గాస్పెల్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందును ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, పీఏసీఎస్‌చైర్మన్ సంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మండల సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, గోదాసు పృథ్వీరాజ్, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సిరెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండీ జమీరొద్దిన్, గాదె శోభారాణి, మదూరి జ్యోతి, బట్టి సంతోష్‌కుమార్, నల్ల వెంకట్‌రెడ్డి, పిట్ట వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

రామన్నపేట : మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్లో సోమవారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పాఠశాల కరస్పాండెంట్ తిరుగుల మల్లికార్జున్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అంతకుముందు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అస్మా, మల్లేష్, సునీత, విద్యాసాగర్, పావని, నాగరాజు, ముత్యాలు, వెంకటకాంబ్లీ, మహేష్, విజయ, సుధారాణి, అనిత, శాంతి, మమత పాల్గొన్నారు.

గణితంపై మక్కువ పెంచుకోవాలి
చౌటుప్పల్ : గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని చైతన్య స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనశాలను ఎంఈఓ గురువారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సతీష్, వెంకట్‌రెడ్డి, రఘు, వంశీ, శ్వేత, దుర్గాప్రసాద్, గోపి పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి
భువనగిరి : మాజీప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణసేవా సమితి రాష్ట్ర, పీవీ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, రామేశ్వర్‌రావు, విశ్వేశ్వర్‌రావు, రామ్మోహన్‌రావు, రామకృష్ణ, ఎన్‌వీడీ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ
పట్టణంలోని తాతానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ నవీన్‌కుమార్ సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రమణ, సరగడ కరుణ్, శ్రీదేవి పాల్గొన్నారు.

రాజకీయ జోక్యాన్ని నివారించాలని వినతి
చౌటుప్పల్ రూరల్: ఇందిరమ్మ గ్రామ కమిటీల్లో రాజకీయ జోక్యాన్ని నివారించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు చీరిక సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సోమవారం లబ్ధిదారుల ఎంపిక సర్వేలో పాల్గొన్న గ్రామ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లుకు సీపీఎం ఆధ్వర్యంలోవినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బోయ యాదయ్య, రోడ్డ సోని, రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, బోయ మధు, మీసాల లింగయ్య, నక్క లింగస్వామి, సిద్ధగోని శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

హోమియోపతిలో డాక్టర్ పట్టా
మోత్కూరు : పట్టణానికి చెందిన రైతు కుమ్మరికుంట్ల దయాకర్‌రెడ్డి, లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి హోమియోపతిలో డాక్టర్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ రామాంతపూర్ హోమియో మెడికల్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు, హెల్త్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లింగరాజు, కేఎస్‌ఆర్ యూహెచ్ఎస్ రిజిస్ట్రార్ సంధ్యారాణి చేతుల మీదుగా శ్రీకాంత్‌రెడ్డి పట్టా అందుకున్నాడు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక
భూదాన్‌పోచంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెకాడి బస్వయ్య, మండల కార్యదర్శి గంగదేవి విజయ్ అన్నారు. సోమవారం మండలంలోని కప్రాయిపల్లిలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా మక్తాల వెంకటేశ్, సభ్యులుగా శ్రీనివాస్, శశిధర్, మధుసూదన్, శివప్రసాద్ ఎన్నికయ్యారు.

108 వాహనం మంజూరు
గుండాల : గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన 108 నూతన వాహనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హైమావతి కోరారు. సోమవారం పీహెచ్‌సీకి 108 వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మహేష్, పైలట్ సోమేష్, ఎంటి రంజిత్, పీహెచ్‌సీ డాక్టర్ యూనుస్, రవి, రేఖ ఉన్నారు.

చివరి దశలో వర్గీకరణ అంశం
యాదగిరిగుట్ట రూరల్: ఎస్సీ వర్గీకరణ అంశం చివరి దశలో ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ తెలిపారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే నెలలో లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన చేపట్టబోతున్నట్లు తెలిపారు. అనంతరం నాయకులు బూడిద జానీ మాదిగ, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వద్దిగళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా సాయికిరణ్, అధికార ప్రతినిధిగా రాజు, కార్యదర్శిగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో గోపి, పాపయ్య, నాగరాజు, మురళి, జగదీష్, మహేష్, శివ, చందు, రాజశేఖర్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒగ్గు కళాకారుడు మృతి
భూదాన్‌పోచంపల్లి : అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు జమ్ము శంకరయ్య (70) సోమవారం సాయంత్రం మృతిచెందాడు. శంకరయ్య 50 ఏళ్లగా ఒగ్గు కళాకారుడిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. 1995-2001 వరకు గ్రామ ఉపసర్పంచ్‌గా, పోచంపల్లి సింగిల్‌విండో డైరెక్టర్‌గా, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుడిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా సేవలందించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఏపీజీవీబీ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా మార్పు
భూదాన్‌పోచంపల్లి: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా మారబోతుందని బ్యాంక్ మేనేజర్ బండారు బాలకృష్ణ శనివారం తెలిపారు. బ్యాంక్ పేరు మార్పు నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంక్ సేవలు నిలిచిపోనున్నాయని తెలిపారు. ఏటీఎం, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్ తదితర సేవలు కూడా పనిచేయవని తెలిపారు.ఖాతాదారులు సహకరించాలని కోరారు.

ఈజీఎస్ పనులపై గ్రామసభలు
ఆత్మకూరు(ఎం): మండలంలో 2023-24 సంవత్సరంలో చేపట్టిన ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం తుక్కాపురం, తిమ్మాపురం, సర్వేపల్లి, రాయిపల్లి, కూరెల్లలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు సేకరించిన నివేదికను చదివి వినిపించారు.

నేడు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా వేదిక
ఈజీఎస్ పనులపై మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహిస్తున్న ప్రజా వేదికను విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాములు నాయక్ కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ రమేష్ ఉన్నారు.